RNI NO:APTEL /2023/90201

POST REGD NO :NSV/15/2026-28

రాజధాని వాయిస్

తెలుగు దినపత్రిక

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

రాజధాని వాయిస్ TELUGU DAILY

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కోనసాగుటకు

గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు

నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు

మండలాల వారిగా విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 352 | 12 గురువారం నవంబర్ 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

నూతన మేయర్ రమేష్ గౌడ్‌కు జగన్ అభినందనలు

తాడేపల్లిలో వైఎస్ జగన్‌తో మర్యాదపూర్వక భేటీ

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచన

నగరాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని దిశానిర్దేశం

ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్ష



తాడేపల్లి, రాజధాని వాయిస్ : అనంతపురం నగర నూతన మేయర్‌గా ఎన్నికైన సి. రమేష్ గౌడ్ తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ▶▶2

ఏపీతో కలిసి పనిచేయండి: చంద్రబాబు

విశాఖపట్నం, రాజధాని వాయిస్ : ఆంధ్రప్రదేశ్‌లో మేధో సంపత్తి హక్కుల పరిరక్షణ, ఆవిష్కరణలకు ప్రోత్సాహం, స్థానిక ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు కల్పించే అంశాలపై ప్రపంచ మేధో సంపత్తి సంస్థ (డబ్ల్యూఐపీఓ)తో కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు నేపథ్యంలో డబ్ల్యూఐపీఓ డైరెక్టర్ జనరల్ డారెన్ టాంగ్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రంలో మేధో సంపత్తి హక్కులపై అవగాహన, శిక్షణ పెంపొందించేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. డబ్ల్యూఐపీఓ--ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఏర్పాటు చేసే అవకాశాన్ని ఈ సమావేశంలో ప్రస్తావించారు. భాగస్వామ్య కార్యక్రమం ద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, సూక్ష్మ, చిన్న, ▶▶2



కొత్త పార్టీ పేరును ప్రకటించిన మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి

విజయవాడ, రాజధాని వాయిస్ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త పార్టీ ప్రకటించారు. పార్టీ పేరును 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్‌పీ)గా వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పేరు, జెండాను ఆయన ఆవిష్కరించారు. దేశం కోసం, ధర్మం కోసం అనే నినాదంతో పార్టీని ఏర్పాటు చేశారు. జెండాను పైన కాషాయం, కింద తెలుపు రంగులు.. మధ్యలో చక్రంతో రూపొందించారు. పార్టీ పేరు ప్రకటించిన అనంతరం విజయసాయిరెడ్డి మాట్లాడారు. "ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఏ ఒక్క నాయకుడి చేతిలో లేదు.. అంతా ప్రజల చేతిలోనే ఉంది. ఓటుతో వారి పాత్ర ముగిసిపోదు. తప్పు చేస్తే ఎవరినైనా ప్రశ్నించాలి. మంచి పని ఎవరు చేసినా అభినందించాల్సిందే. 'పరివర్తన రాజనీతి పార్టీ' (PRP).. ఇంకో నాయకుడిని ఇవ్వడానికి రాలేదు. యువతలో ఉన్న నాయకత్వ లక్షణాలను బయటకు తీసుకొచ్చేందుకు దీన్ని ప్రారంభించాం. సీఎం కావాలని నేను కోరుకోవడం లేదు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలి. ప్రతి సామాజిక వర్గంలోని నాయకులను ప్రోత్సహిస్తాం." అని విజయసాయిరెడ్డి అన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో టాయిలెట్లు శుభ్రం చేయిస్తున్నారనే ఆరోపణలు

71వ డివిజన్ మున్సిపల్ హైస్కూల్‌లో ఘటన

ఉపాధ్యాయుల టాయిలెట్లు శుభ్రం చేయిస్తున్నట్లు సమాచారం

విద్యార్థులతో పారిశుధ్య పనులు చేయించడంపై ఆందోళన

2



అమిత్ షా విశాఖ పర్యటన రద్దు

విశాఖపట్నం, రాజధాని వాయిస్ : కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశాఖపట్నం పర్యటన రద్దయింది. నగరంలో గురువారం జరగను న్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకావాల్సి ఉండగా, చివరి నిమిషంలో ఆయన పర్యటనను రద్దు చేసుకున్నారు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తెలియ జేసింది. దీంతో అమిత్ షా పర్యటనకు సంబంధించి కొనసాగు తున్న ఏర్పాట్లలో మార్పులు చోటుచేసుకున్నా యి. విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవానికి అమిత్ షా హాజరవుతారని ముందుగా నిర్ణయించారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారైన నేపథ్యంలో అధికారిక ఏర్పాట్లు కూడా చేపట్టారు. అయితే అనూహ్యంగా చివరి నిమిషంలో పర్యటన రద్దు కావడంతో ఆయన సదస్సుకు హాజరుకావడం లేదని స్పష్టమైంది. పర్యటన రద్దుకు గల కారణాలను మాత్రం వెల్లడించలేదు.అమిత్ షా స్థానంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించనున్నది పీయూష్ గోయల్ అని స్పష్టమైంది. సదస్సు షెడ్యూల్‌లో ఈ మార్పు చోటుచేసుకున్నప్పటికీ ప్రారంభోత్సవ కార్యక్రమం యథావిధిగా కొనసాగనుంది.సీఐఐ భాగస్వామ్య సదస్సు విశాఖపట్నంలో నిర్వహించనున్న కీలక కార్యక్రమాల్లో ఒకటి. వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు, పారిశ్రామిక వర్గాలు ఈ సదస్సులో పాల్గొననున్నారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఆర్థిక భాగస్వామ్యానికి సంబంధించిన అంశాలపై చర్చలకు ఈ వేదిక ఉపయోగప డనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ హాజరు ప్రాధాన్యత సంతరించుకుంది. అమిత్ షా పర్యటన రద్దు కావడం, ఆయన స్థానంలో పీయూష్ గోయల్ హాజరుకానుండటంతో సదస్సు ప్రారంభోత్సవానికి సంబంధించి మార్పు ఖరారైంది. కేంద్ర హోంమంత్రి పర్యటన రద్దు విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ముందుగానే తెలియజేయగా, ప్రత్యామ్నాయంగా కేంద్ర మంత్రి హాజరుకా నున్నారు.విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవంపై ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది.



సింగపూర్ సహకారంతో విద్య, పరిపాలనా రంగాల్లో శిక్షణ

అమరావతి, రాజధాని వాయిస్ : సింగపూర్ సహకారంతో రాష్ట్ర విద్యా, పరిపాలనా రంగాల్లో అంతర్జాతీయ ప్రమాణా లతో కూడిన శిక్షణ కార్యక్రమాలను విస్తరించ డంపై మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు ఆధునిక పద్ధతులు, నైపుణ్యాలను అందిపుచ్చుకునేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అమరావతి లో జరిగిన మూడో జాయింట్ ఇంప్లిమెం టేషన్ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఈ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి సింగపూర్‌లో శిక్షణ అందించాలని లోకేష్ సూచించారు. అక్కడ ఆధునిక బోధనా పద్ధతులు, విద్యా విధానాలపై శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తిరిగి రాష్ట్రంలోని ఇతర ఉపాధ్యాయులకు వాటిపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు రూపొం దించాలని తెలిపారు. తద్వారా పాఠశాల స్థాయిలో బోధనా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.విద్యారంగంతో పాటు పరిపాలనా వ్యవస్థలోనూ సింగపూర్ అనుభవాన్ని వినియోగించుకోవాలని మంత్రి సూచించారు. డిజిటల్ గవర్నెన్స్, నాయకత్వ నైపుణ్యాలు, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి రంగాల్లో అంతర్జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. ప్రభుత్వ అధికారులు ఆధునిక పరిపాలనా విధానాలను తెలుసుకుని, వాటిని రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా అమలు చేసేలా శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో గతంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని కూడా సమీక్షించారు. సింగపూర్ సహకారంతో చేపట్టాల్సిన కార్యక్రమాలు, వాటి అమలుకు సంబంధించిన భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. నిర్ణయాలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతిని ప్రతి ఆరు నెలలకోసారి సమీక్షించాలని మంత్రి అధికారులకు స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమాల ఫలితాలు, వాటి ద్వారా సాధించిన పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి అవసరమైన మార్పులు చేపట్టాలని సూచించారు. విద్య, పరిపాలన, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో సింగపూర్ సహకారాన్ని సమర్థంగా వినియోగించుకుని రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణమైన వ్యవస్థలను అభివృద్ధి చేయడమే ఈ కార్యాచరణ లక్ష్యంగా ఉంది.



'ఫారమ్ షాపింగ్' ధోరణిని సమర్థించలేం: సుప్రీంకోర్టు



2

ఢిల్లీ నుంచి మద్రాస్ హైకోర్టుకు కేసు బదిలీ

సుదూర న్యాయస్థానాలను ఎంచుకోవడంపై అభ్యంతరం

హైకోర్టుల మధ్య అంతరాలున్నాయనే భావన సరికాదని వ్యాఖ్య

జస్టిస్ నాగరత్న, జస్టిస్ మహదేవన్ ధర్మాసనం కీలక ఆదేశాలు

ఏపీ, బిహార్, దిల్లీలో.. ఈవెనింగ్ కోర్టులు..!

దేశంలో పెండింగ్ కేసుల పరిష్కారానికి కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే ఈవెనింగ్ కోర్టులను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తోంది. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఆంధ్రప్రదేశ్ దిల్లీ, బిహార్‌లో ఈ సాయంత్రపు కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం కోర్టులు పగటిపూట నిర్దిష్ట సమయాల్లో పనిచేస్తున్నాయి. ఈ సమయాన్ని మరింత పెంచి సాయంత్రం పూట అదనంగా కొన్ని గంటల పాటు న్యాయస్థానాలు పనిచేసేలా ప్రణాళికలు చేస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఆ అదనపు వేళల్లో కేవలం పెండింగ్ కేసులను మాత్రమే విచారించేలా నిబంధనలు తీసుకొస్తామన్నారు. ఇక, ఈవెనింగ్ కోర్టుల నిర్వహణకు రిటైర్డ్ న్యాయమూర్తుల సేవలను వినియోగించుకోవాలని కేంద్రం యోచిస్తున్నట్లు మేఘ్‌వాల్ వెల్లడించారు.తొలుత దిల్లీ, బిహార్, ఏపీలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల హైకోర్టు సమన్వయం, సహకారంతో వీటిని అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్రమంత్రి పేర్కొన్నారు. పైలట్ ప్రాజెక్ట్‌ను విశ్లేషించిన అనంతరం మిగతా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వీటిని విస్తరిస్తామని వెల్లడించారు. కోర్టులపై పెండింగ్ కేసుల భారం తగ్గేలా ఈవెనింగ్ కోర్టులతో పాటు ప్రత్యామ్నాయ మార్గాలను కూడా అన్వేషిస్తున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్‌ల వంటి వాటిల్లో కేసుల పరిష్కారంపై మరింత దృష్టి పెడుతామని మేఘ్‌వాల్ తెలిపారు.

బంగాళాఖాతంలో తుపాను ముప్పు సంకేతాలు

విశాఖపట్నం, రాజధాని వాయిస్ : బంగాళాఖాతంలో వాతావరణ మార్పులపై తుపాను సంకేతాలు చర్చనీయాంశంగా మారాయి. యూరోపియన్ సెంటర్ ఫర్ మీడియం రేంజ్ వెదర్ ఫోర్‌కాస్ట్స్ (ఈసీఎండబ్ల్యూఎఫ్) నవంబర్ 11న విడుదల చేసిన తాజా అంచనాల్లో నవంబర్ 15 నుంచి 18వ తేదీల మధ్య సముద్రంపై ఏర్పడే వాతావరణ వ్యవస్థ బలపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత అంచనాతో పోలిస్తే కొన్ని తీవ్రతలకు సంబంధించిన సంభావ్యత పెరిగినట్లు వెల్లడైంది.నవంబర్ 15, 16 తేదీల్లో వివిధ తీవ్రతలతో కూడిన వాతావరణ వ్యవస్థ ఏర్పడే అవకాశాల మొత్తం సుమారు 65 నుంచి 67 శాతానికి చేరినట్లు తాజా మోడల్ అంచనాలు సూచిస్తున్నాయి. గత అంచనాలతో పోల్చినప్పుడు ఈ శాతాల్లో కొంత పెరుగుదల నమోదైంది. దీంతో బంగాళాఖాతంలో రానున్న రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా మారతాయన్న దానిపై ఆసక్తి నెలకొంది. నవంబర్ 20వ తేదీకి సంబంధించిన అంచనాల్లోనూ తుపాను తీవ్రతల సంభావ్యతలను మోడల్ పేర్కొంది. ఆ రోజున తుపాను స్థాయికి చేరే అవకాశం 6.25 శాతంగా, తీవ్ర తుపాను స్థాయికి చేరే అవకాశం 1.92 శాతంగా, అతి తీవ్ర తుపాను స్థాయికి చేరే అవకాశం 0.96 శాతంగా నమోదైనట్లు సమాచారం. అయితే ఇవి వేర్వేరు తీవ్రతలకు సంబంధించిన మోడల్ సంభావ్యతలు మాత్రమే.తాజా అంచనాల ఆధారంగా బంగాళాఖాతంలో తుపాను ఏర్పడుతుందని ఇప్పుడే నిర్ధారించలేము. వాతావరణ వ్యవస్థ అసలు ఏర్పడుతుందా, ఏర్పడితే ఎంత బలపడుతుంది, ఏ దిశగా కదులుతుంది అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. తీరాన్ని దాటే ప్రాంతం గురించి కూడా ప్రస్తుత అంచనాలతో నిర్ధారణకు రావడం సాధ్యం కాదు. రానున్న రోజుల్లో వెలువడే వాతావరణ నమూనాలు, అధికారిక వాతావరణ శాఖ బులెటిన్లను పరిశీలించడం అవసరం. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు తుపాను హెచ్చరికలపై అధికారిక సమాచారాన్ని మాత్రమే ఆధారంగా తీసుకోవాలి. ప్రస్తుతం ఈసీఎండబ్ల్యూఎఫ్ అంచనాలు వాతావరణ వ్యవస్థ బలపడే అవకాశాలపై ముందస్తు సూచనలుగానే చూడాలి.

జగన్ వ్యాఖ్యలు.. దివాలాకోరుతనానికి నిదర్శనం: పురందేశ్వరి



రాజమహేంద్రవరం, రాజధాని వాయిస్ : స్థానిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థుల నామినేషన్ పత్రా లను లాక్కున్నారంటూ ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ చేసిన ఆరోపణలు ఆయన దివాలా కోరుతనానికి నిదర్శనమని భాజపా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి విమర్శించారు. దౌర్జన్యం, అరాచకా లు కాదని.. అభివృద్ధి చేస్తేనే ఆశీర్వది స్తామని ప్రజలు నిరూపించారన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈక్రమంలో పురందేశ్వరి పాల్గొని మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు ప్రజలు పట్టం కట్టారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భాజపా సాధించిన విజయం చిన్నపాటిది కాదన్నారు. క్షేత్రస్థాయిలో భాజపాకు ఉన్న బలానికి ఈ ఫలితాలు నిదర్శనమని చెప్పారు.రాబోయే రోజుల్లో ఏపీలో భాజపా మరింత బలపడి ప్రజల మద్దతు కూడగడుతుందని పురందేశ్వరి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం ఎంతో సహకరిస్తోందని, పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తోందన్నారు. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లోనూ భాజపాను ఆదరించాలని కోరారు. కూటమిలో క్షేత్రస్థాయిలో కొంత సమన్వయం లోపం ఉందని.. అది సహజమేనని అభిప్రాయపడ్డారు. ప్రజల మద్దతు ఉన్నా సమన్వయ లోపం కారణంగా కొన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులు ఓటమిపాలయ్యారన్నారు. పంచాయతీ ఎన్నికల్లో అలా జరగకుండా ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామని చెప్పారు.

విజయసాయిరెడ్డి కొత్త పార్టీపై కేఏ పాల్ తీవ్ర వ్యాఖ్యలు

అమరావతి, రాజధాని వాయిస్ : మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్తగా ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విజయసాయిరెడ్డి పెట్టిన పార్టీ 'పరివర్తన పార్టీ' కాదని, అది 'అపరివర్తన అవినీతి పార్టీ' అని ఆయన ఎద్దేవా చేశారు. దాచుకున్న నల్లధనాన్ని కాపాడుకోవడానికే ఆయన మళ్లీ రాజకీయా ల్లోకి వచ్చి కొత్త పార్టీని స్థాపించారని ఆరోపించారు. గతంలో రాజకీయాల నుంచి తప్పుకుంటానని ప్రకటిం చిన విజయసాయిరెడ్డి, ఇప్పుడు అక్రమ సంపాదనను కాపాడుకునేందుకు సరికొత్త వ్యూహంతో ముందుకు వచ్చారని కేఏ పాల్ విమర్శించారు. శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ వరకు విస్తరించి ఉన్న ఆయన ఆస్తులను, దోచుకున్న సొమ్మును వెంటనే ప్రభుత్వానికి అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇంత భారీగా ఆస్తులు ఉన్నప్పటికీ విజయసాయిరెడ్డి ఆస్తులపై కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ ఎందు కు విచారణ జరపడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు.అంతేకాకుండా, వైసీపీ అధినేత జగన్ ఓటు బ్యాంకును దెబ్బతీసేందుకే, ఇతర రాజకీయ శక్తుల కోసమే విజయసాయిరెడ్డి ఈ కొత్త పార్టీని ప్రారంభించారని కేఏ పాల్ ఆరోపించారు. రాష్ట్ర రాజకీయాల్లో దశాబ్దాలుగా ఒకే వర్గం ఆధిపత్యం చెలాయిస్తోందని, రాష్ట్రంలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు, 27 శాతం ఉన్న కాపులకు రాజ్యాధికారం ఎప్పుడు దక్కుతుందని ఆయన ఈ సందర్భంగా నిలదీశారు.



నూతన మేయర్ రమేష్ గౌడ్‌కు జగన్ అభినందనలు

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్‌కు జగన్ అభినందనలు తెలియజేసి, మేయర్‌గా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీలో నగర ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలని సూచించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని జగన్ దిశానిర్దేశం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన సాగిస్తూ నగరాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ముందుకు సాగాలని, ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని పేర్కొన్నారు.అనంతపురం నగర ప్రజలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంచిన విశ్వాసాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందని జగన్ అన్నారు. రాజకీయంగా ఎన్ని ఒత్తిళ్లు, ప్రలోభాలు, బెదిరింపులు ఎదురైనా పార్టీకి అండగా నిలిచిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి పేరు తెచ్చుకోవాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని రమేష్ గౌడ్‌ను ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మేయర్‌గా



అవకాశం కల్పించిన జగన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన రాజకీయ ప్రస్థానంలో అండగా నిలిచిన పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అనంతపురం నగర ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి, నగర అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ భేటీ సందర్భంగా రమేష్ గౌడ్ కుటుంబ సభ్యులు కూడా జగన్‌ను కలిశారు. కార్యక్రమంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అనంత వెంకట్రామిరెడ్డి, సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, నరేష్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మేయర్‌గా ఎన్నికైన అనంతరం పార్టీ అధ్యక్షుడిని కలిసిన రమేష్ గౌడ్‌కు ఈ సందర్భంగా నాయకులు అభినందనలు తెలిపారు.

ఏపీతో కలిసి పనిచేయండి: చంద్రబాబు

మధ్యతరహా పరిశ్రమలకు మేధో సంపత్తి హక్కులపై శిక్షణ అందించాలని చర్చించారు. పేటెంట్లు, ట్రేడ్‌మార్క్‌లు, డిజైన్లు, సాంకేతిక పరిజ్ఞాన పరిరక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా ఆవిష్కరణలకు రక్షణ కల్పించే అవకాశం ఉంటుందని వివరించారు.రాష్ట్రంలోని చేనేత, హస్తకళలు, ప్రత్యేకత కలిగిన స్థానిక ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు (జీఐ ట్యాగ్) సాధించే అంశంపైనా ముఖ్యమంత్రి దృష్టి సారించారు. ఇప్పటికే జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులకు మార్కెట్ విస్తరణ కల్పించడంతో పాటు వాటి నాణ్యత, బ్రాండింగ్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు డబ్ల్యూఐపీఓ సహకారం అందించాలని కోరారు. స్థానిక కళాకారులు, ఉత్పత్తిదారులకు అంతర్జాతీయ మార్కెట్లలో గుర్తింపు లభించేలా భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.
రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, స్టార్టప్ సంస్థలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు సహకారం అందిస్తున్నామని తెలిపారు. కొత్త ఆలోచనలను వ్యాపారాలుగా మార్చుకునే యువ పారిశ్రామికవేత్తలకు అవసరమైన మార్గదర్శకత్వం, మేధో సంపత్తి హక్కులపై అవగాహన కల్పించడంలో అంతర్జాతీయ



సంస్థల భాగస్వామ్యం ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు డబ్ల్యూఐపీఓ ప్రతినిధులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అకాడమీ ఏర్పాటు, శిక్షణ కార్యక్రమాలు, స్థానిక ఉత్పత్తులకు జీఐ గుర్తింపు, ఇప్పటికే గుర్తింపు పొందిన ఉత్పత్తుల మార్కెట్ విస్తరణ వంటి అంశాలపై సహకారం అందించాలని కోరారు. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలోని పరిశోధకులు, యువ పారిశ్రామికవేత్తలు, సంప్రదాయ ఉత్పత్తిదారులకు మేధో సంపత్తి హక్కులపై మరింత అవగాహన కల్పించే అవకాశాలపై సమావేశంలో చర్చ జరిగింది.

'ఫోరమ్ షాపింగ్' ధోరణిని సమర్థించలేం: సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, **రాజధాని వాయిస్** :తమకు అనుకూలమైన న్యాయస్థానాన్ని ఎంచుకుని కేసులు దాఖలు చేసే 'ఫోరమ్ షాపింగ్' ధోరణిని ప్రోత్సహించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేవలం అధికార పరిధి ఉందనే కారణంతో సుదూర ప్రాంతాల్లోని న్యాయస్థానాలను ఆశ్రయించడం సమంజసం కాదని వ్యాఖ్యానించింది.కర్ణాటక, తమిళనాడుకు చెందిన సంస్థల మధ్య మేధో సంపత్తి హక్కుల వివాదానికి సంబంధించిన కేసును ఢిల్లీ హైకోర్టు నుంచి మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది.వివాదానికి సంబంధించిన వ్యక్తులు, వ్యాపార కార్యకలాపాలు ఏ ప్రాంతంతో సంబంధం కలిగి ఉన్నాయో ఆ ప్రాంతంలోని న్యాయస్థానాల్లోనే కేసుల విచారణ జరగడం సముచితమని ధర్మాసనం అభిప్రాయపడింది. ఢిల్లీ హైకోర్టు మాత్రమే వాణిజ్య, మేధో సంపత్తి వివాదాలకు అత్యుత్తమ న్యాయస్థానమనే భావన సరికాదని పేర్కొంది.దేశంలోని అన్ని హైకోర్టులకు సమానమైన న్యాయపరమైన గౌరవం, సామర్థ్యం ఉన్నాయని స్పష్టం చేస్తూ కేసుల దాఖలులో న్యాయస్థానాల అధికార పరిధిని గౌరవించాలని సుప్రీంకోర్టు సూచించింది.

మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు చంద్రబాబు నివాళి



అమరావతి, రాజధాని వాయిస్ : స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రముఖ నాయకుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి గౌరవం ప్రకటించారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆజాద్ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుల్లో ఒకరు. దేశ స్వాతంత్ర్యం కోసం సాగిన పోరాటంలో తన వంతు కృషి చేశారు. జాతీయ సమైక్యత, విద్యాభివృద్ధి వంటి అంశాలపై ఆయన చేసిన కృషి చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించింది.ఆజాద్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి నివాళులర్పించడం ద్వారా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. దేశం కోసం పోరాడిన నాయకుల సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన ప్రాధాన్యాన్ని ఈ సందర్భం మరోసారి గుర్తుచేస్తోంది.స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న నాయకుల ఆశయాలు, దేశ నిర్మాణానికి వారు చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయి. ముఖ్యంగా విద్య, జాతీయ సమైక్యత రంగాల్లో ఆజాద్ చూపిన దార్శనికతను దేశం ఇప్పటికీ గుర్తుచేసుకుంటోంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ఆయన సేవలను స్మరించుకున్నారు.

గొల్లగుప్ప బాలిక మృతి కేసులో అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం

అమరావతి, రాజధాని వాయిస్ : పోలవరం జిల్లాలోని గొల్లగుప్పలో మలేరియా మాత్రలు వికటించి ఏడేళ్ల విద్యార్థిని జమున మృతి చెందిన ఘటనను అధికారులు సీరియస్‌గా తీసుకున్నట్లు కనపడడం లేదని ఏపీ హైకోర్టు అభిప్రాయపడింది. ఈ అంశంపై స్టేటస్ రిపోర్ట్ ఎస్ఐ దాఖలు చేయడం ఏమిటని అసహనం వ్యక్తం చేసింది. ఇది కోర్టు పట్ల అవిధేయత ప్రదర్శించడమేనని సీరియస్ అయింది. ఈ కేసును ఎంత సీరియస్‌గా తీసుకున్నారో దీనిని బట్టే అర్థమవుతోందని వ్యాఖ్యానించింది. బాలిక మృతికి సంబంధించిన కారణాలను నివేదికలో స్పష్టం చేయలేదని మండిపడ్డింది.మెడికల్ రికార్డులు స్వాధీనం చేసుకున్నారో లేదో వివరాలు కూడా లేవని పేర్కొంది. ఫోరెన్సిక్ నివేదికను కూడా జత చేయలేదని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించింది. తదుపరి విచారణలో పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, పోలవరం జిల్లా డీఎం అండ్ హెచ్ఓ, జిల్లా ఎస్పీని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణను పది రోజులకు హైకోర్టు వాయిదా వేసింది.

ఏడేళ్ల విద్యార్థిని మృతి.. స్పందించిన న్యాయవాది : పోలవరం జిల్లా గొల్లగుప్పలో మలేరియా మాత్రలు వికటించి ఏడేళ్ల విద్యార్థిని మృతి చెందింది. ఈ సంఘటనపై తెలంగాణకు చెందిన న్యాయవాది మణిదీప్.. సుప్రీంకోర్టుకు లేఖ రాశారు. దీనిని సుమోటోగా తీసుకుని సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని ఏపీ హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై ఏపీ హైకోర్టు విచారణ చేపట్టింది. అందులో భాగంగా స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. బుధవారం ఈ కేసును హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా స్టేటస్ రిపోర్ట్‌ను ఎస్ఐ దాఖలు చేశారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో టాయిలెట్లు శుభ్రం చేయిస్తున్నారనే ఆరోపణలు

గుంటూరు, రాజధాని వాయిస్ : గుంటూరు నగరంలోని 71వ డివిజన్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులతో టాయిలెట్లు శుభ్రం చేయిస్తున్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. పాఠశాలలో ఉపాధ్యాయులు ఉపయోగించే టాయిలెట్లను విద్యా ర్థులతో శుభ్రం చేయిస్తున్నట్లు సమాచారం. ఈ విషయం బయట కు రావడంతో పాఠశాల నిర్వహణ తీరుపై ఆందోళన వ్యక్తమవు తోంది. విద్యార్థులు పాఠశాలకు వచ్చేది చదువుకోవడానికి, తమ భవిష్యత్తుకు అవసరమైన జ్ఞానాన్ని సంపాదించుకోవడానికి. అలాంటి వారితో పారిశుధ్య పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా ఉపాధ్యాయులు వినియోగించే టాయిలెట్లను విద్యార్థులతో శుభ్రం చేయిస్తున్నారన్న సమాచారం తల్లిదండ్రులు, స్థానికుల్లో ఆందోళన కలిగిస్తోంది. పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు పరిశుభ్రత, క్రమశిక్షణ పై అవగాహన కల్పించడం అవసరమే అయినప్పటికీ, వారితో టాయిలెట్లు శుభ్రం చేయించడం వంటి పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. విద్యార్థుల గౌరవం, భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఈ ఘటనపై వాస్తవాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.ఈ వ్యవహారంపై పాఠశాల యాజమాన్యం స్పష్టత ఇవ్వాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులతో పారిశుధ్య పనులు చేయించాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందో వివరించాలని కోరుతున్నారు. ఆరోపణలపై సంబం



ధిత అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను నిర్ధారించాలని కూడా స్థానికులు ఆశిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యం, విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. విద్యార్థుల విద్యా హక్కులు, గౌరవం, భద్రతకు భంగం కలగకుండా పాఠశాలల్లో తగిన పర్యవేక్షణ ఉండాలని సూచిస్తున్నారు. అయితే ఈ ఆరోపణ లపై పాఠశాల యాజమాన్యం లేదా సంబంధిత అధికారుల వివరణ అందాల్సి ఉంది.

ఎంపీటీసీ, జడ్పీటీసీ విజేతలకు మంత్రి పార్థసారథి అభినందనలు

నూజివీడు, రాజధాని వాయిస్ : నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అభినందనలు, శు భాకాంక్షలు తెలిపారు. ప్రజల మద్దతుతో ఎన్నికల్లో గెలుపొందిన ప్రతినిధులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు మంత్రి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపినందుకు ధన్యవాదాలు వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నాయకులు మంత్రితో సమావేశమయ్యారు. ఎన్నికల్లో గెలుపొందడం ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో బాధ్యతలు చేపట్టిన ప్రతినిధులు స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తెలుసుకోవాలని ఆకాంక్షించారు.స్థానిక ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు తమ పరిధిలోని ప్రజల



సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో చొరవ చూపాలని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేయాలని పేర్కొన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో విజయం సాధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ప్రతినిధులు స్థానిక అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని మంత్రి పార్థసారథి ఆకాంక్షించారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా కృషి చేయాలని కోరారు.

ఏపీకి రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి: కూటమి నేతలు

విశాఖపట్నం, రాజధాని వాయిస్ : విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సు ద్వారా మరో రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయని కూటమి నేతలు తెలిపారు. గతం కన్నా మిన్నగా సదస్సును నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే చేసుకున్న ఎంఓయూల్లో 75 శాతం గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు చేపట్టామని వివరించారు. "సదస్సులో భాగంగా 400కుపైగా బిజినెస్ టు బిజినెస్ సమావేశాలు జరగనున్నాయి. 58 దేశాలకు చెందిన ప్రతినిధులు వస్తున్నారు. ఈ సదస్సుకు సమాంతరంగా ఏపీ వుమెన్ అండ్ గ్రోత్ సమిట్ కూడా నిర్వహించనున్నాం" అని మంత్రి డీఎస్‌బీవీ స్వామి విశాఖపట్నంలో మాట్లాడుతూ వెల్లడించారు.ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ.. "గత రెండున్నరేళ్లలో దాదాపు రూ.23 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయి. వాటిలో రూ.16 లక్షల కోట్ల మేర క్యాబినెట్‌లో ఆమోదం పొందాయి. మరిన్ని పెట్టుబడులు సాధించే దిశగా ఈ సదస్సు మంచి అడుగు" అని పేర్కొన్నారు. పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.11 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 160 ఎంఓయూలు చేసుకోనున్నట్లు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తెలిపారు. ఇన్వెస్టర్లు ఏపీ దిశగా మొగ్గు చూపేందుకు కారణం కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకమేనని ఎమ్మెల్యే వంశీకృష్ణ చెప్పారు.

లోకేశ్.. జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్: చింతకాయల విజయ్

అమరావతి: 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలు, పారిశ్రామికవేత్తలకు సౌకర్యాలు సమకూర్చడం వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని ఎంపీ చింతకాయల విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్‌ను.. 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్'గా పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబుపై నమ్మకంతోనే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి విజయం కట్టబెట్టారని పేర్కొన్నారు.

భారతీయ సంస్కృతికి అద్దం పడుతున్న 'భారత్ పర్వ్--2026'

ఏక్తా నగర్‌లో ఘనంగా సాంస్కృతిక ఉత్సవాలు
అక్టోబర్ 30న ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
నవంబర్ 15 వరకు కొనసాగనున్న వేడుకలు
రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రత్యేక ప్రదర్శనలు

న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ : భారతదేశంలోని అపారమైన సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాలు, కళారూపాలు, ప్రాంతీయ వైవిధ్యాన్ని ఒకే వేదికపై ఆవిష్కరించే లక్ష్యంతో గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో 'భారత్ పర్వ్--2026' ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. 'ఏక భారత్ శ్రేష్ఠ భారత్' ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ వేడుకలను అక్టోబర్ 30న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. నవంబర్ 15 వరకు కొనసాగనున్న ఈ ఉత్సవాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తమ ప్రత్యేకతలను ప్రదర్శిస్తున్నాయి. భాషలు, ఆహారపు అలవాట్లు, సంప్రదాయాలు, వస్త్రధారణ, కళలు వేర్వేరుగా ఉన్నప్పటికీ భారతీయులందరినీ ఒకే జాతీయ భావనతో అనుసంధానించే అంశాలను ఈ వేదిక ప్రతిబింబిస్తోంది.భారత్ పర్వ్‌లో భాగంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వారీగా ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రసిద్ధి చెందిన సంప్రదాయ హస్తకళలు, స్థానికంగా తయారయ్యే వస్తువులు, కళాత్మక ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకునేలా ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా 'ఒక జిల్లా -- ఒక ఉత్పత్తి' పథకం కింద గుర్తింపు పొందిన వస్తువులకు ప్రత్యేక ప్రాధాన్యం కల్పిస్తున్నారు. ఒక్కో జిల్లాకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచే ఉత్పత్తులు, వాటి తయారీ విధానాలు, వాటి వెనుక ఉన్న స్థానిక నైపుణ్యాన్ని సందర్శకులకు పరిచయం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా కొనసాగుతున్న చేతివృత్తులు, సంప్రదాయ తయారీ పద్ధతులు, స్థానిక ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించే అవకాశం ఈ ప్రదర్శనల ద్వారా లభిస్తోంది.సంప్రదాయ హస్తకళలతో పాటు దేశీయ కళారూపాలు, జానపద ప్రదర్శనలు, ప్రాంతీయ సాంస్కృతిక కార్యక్రమాలు భారత్ పర్వ్‌లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ ప్రాంతాల ప్రత్యేక నృత్యాలు, సంగీతం, సంప్రదాయ ప్రదర్శనల ద్వారా భారతీయ సంస్కృతిలోని వైవిధ్యాన్ని చాటుతున్నారు. ఒక్కో ప్రాంతానికి ప్రత్యేకమైన కళారూపాలు, వాటి చారిత్రక నేపథ్యం, తరతరాలుగా వాటిని కాపాడుకుంటూ వస్తున్న కళాకారుల ప్రతిభను ఈ వేదుకల్లో ప్రదర్శిస్తున్నారు. ఆధునిక జీవనశైలిలో కొన్ని సంప్రదాయ కళలు కనుమరుగయ్యే పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాటిని ప్రజలకు పరిచయం చేయడం,



కళాకారులకు గుర్తింపు తీసుకురావడం వంటి అంశాలకు ఈ ఉత్సవాలు ప్రాధాన్యం కల్పిస్తున్నాయి.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సందర్శకులకు ఇతర రాష్ట్రాల సంస్కృతి, సంప్రదాయాలను దగ్గరగా తెలుసుకునే అవకాశం భారత్ పర్వ్ కల్పిస్తోంది. ఒక ప్రాంతానికి చెందిన ప్రజలు మరో ప్రాంతపు కళలు, ఆహార సంస్కృతి, హస్తకళలు, స్థానిక ఉత్పత్తుల గురించి తెలుసుకోవడం ద్వారా పరస్పర అవగాహన పెరుగుతుంది. రాష్ట్రాల మధ్య సాంస్కృతిక అనుబంధం బలపడటంతో పాటు ప్రాంతీయ కళాకారులు, చేతివృత్తులవారు, చిన్న ఉత్పత్తిదారులకు తమ ప్రతిభను, వస్తువులను విస్తృతంగా పరిచయం చేసుకునే వేదిక లభిస్తుంది. స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులకు కొత్త మార్కెట్లను అందిపుచ్చుకునే అవకాశాలు కూడా ఏర్పడతాయి. ఈ విధంగా సాంస్కృతిక ప్రదర్శనలతో పాటు స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు ప్రోత్సాహం కల్పించే అంశానికీ భారత్ పర్వ్ ప్రాధాన్యం ఇస్తోంది. 'ఏక భారత్ శ్రేష్ఠ భారత్' భావనలో భాగంగా దేశంలోని భిన్న ప్రాంతాల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సాంస్కృతిక అవగాహనను పెంపొందించడం ఈ ఉత్సవాల ప్రధాన ఉద్దేశం. భారతదేశం అనేక భాషలు, మతాలు, సంప్రదాయాలు, కళారూపాలతో కూడిన దేశమైనప్పటికీ జాతీయ సమైక్యతే అందరినీ కలిపి ఉంచే బలమైన పునాది అనే సందేశాన్ని ఈ వేడుకలు చాటుతున్నాయి. నవంబర్ 15 వరకు కొనసాగనున్న భారత్ పర్వ్--2026లో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రదర్శనల ద్వారా దేశ సాంస్కృతిక సంపదను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నారు. స్థానిక కళలు, సంప్రదాయాలు, ఉత్పత్తులకు గుర్తింపు కల్పిస్తూ భారతీయ వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ఈ ఉత్సవాలు ఒక ముఖ్యమైన వేదికగా నిలుస్తున్నాయి.

వసతి గృహాల అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

మార్పు పథకం పనులపై కలెక్టర్ సాయికాంత్ వర్మ తనిఖీ
తాడికొండ గురుకుల పాఠశాల, ఉన్నత పాఠశాలలో పరిశీలన
నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశం
నాణ్యతలో రాజీ పడితే సహించబోమని స్పష్టీకరణ



గుంటూరు, రాజధాని వాయిస్ : ప్రభుత్వ వసతి గృహాల్లో మార్పు పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల కు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పనులు చేపడుతు న్నామని, వాటి అమలులో నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. బుధవారం తాడికొండలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల వసతి గృహం, ఎస్.వి.వి. ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత ప్రణాళిక ప్రకారం పనులు కొనసాగుతున్నాయా లేదా అనే అంశా లను సమీక్షించారు.పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులు పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావివ్వరాదని స్పష్టం చేశారు.వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు మెరుగుపడేలా అభివృద్ధి పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పనుల్లో జాప్యం జరిగితే సహించబోమని హెచ్చరించారు. నిర్ణీత సమయం లో పనులు పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి మయూరి, తహసీల్దార్ సీతారామ య్య తదితరులు పాల్గొన్నారు. మార్పు పథకం కింద చేపట్టిన పనులను నాణ్యతతో పూర్తి చేసేందుకు సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు

కలెక్టరేట్‌లో జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమం
ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు
విద్యారంగ అభివృద్ధికి ఆయన సేవలు చిరస్మరణీయం
జాతీయ సమైక్యత, మతసామరస్యానికి విశేష కృషి




గుంటూరు, రాజధాని వాయిస్ : భారత స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బుధవారం గుంటూరు కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి పాల్గొని ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించ డంతో పాటు, స్వాతంత్ర్యం అనంతరం విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విద్యారంగ అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యావ్యవస్థ బలోపేతానికి ఆయన విశేషంగా కృషి చేశారని తెలిపారు. విద్యను సమాజ అభివృద్ధికి ప్రధాన సాధనంగా భావించి, దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా అనేక ఆలోచనలను ముందుకు తీసుకువచ్చారని గుర్తుచేశారు. విద్యతో పాటు జాతీయ సమైక్యత, మతసామరస్య పరిరక్షణకు ఆజాద్ చేసిన సేవలను జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా ప్రస్తావిం చారు. భిన్నత్వంలో ఏకత్వం భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు అని, సమాజంలో పరస్పర గౌరవం, ఐక్యత కొనసాగేందుకు ఆయన కృషి చేశారని వివరించారు. కుల, మత, భాషా భేదాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్న ఆయన ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని 2008 నుంచి జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. విద్య ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేయడంతో పాటు, దేశ విద్యారంగానికి విశేష సేవలందించిన మహనీ యులను స్మరించుకోవడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని వివరించారు. విద్య ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ పురోగతి సాధ్యమవుతుందని, ఆజాద్ ఆశయాలను నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. శ్రీనివాస రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జె. పార్థసా రథి తదితరులు పాల్గొన్నారు. అధికారులు ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన దేశానికి అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ విద్యారంగ అభివృద్ధి, జాతీయ సమైక్యత, మతసామరస్య విలువలను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

ఒంగోలులో సహస్ర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



ఒంగోలు, రాజధాని వాయిస్ : ఒంగోలు నగరంలో మరో వైద్య సేవల కేంద్రం అందుబాటులోకి వచ్చింది. సుందరయ్య భవనం రోడ్డులో ఏర్పాటు చేసిన సహస్ర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖుల సమక్షంలో నూతన ఆసుపత్రి ప్రారంభో త్సవం జరిగింది. ఒంగోలు నగరంలో బహుళ వైద్య సేవలు అందించే లక్ష్యంతో సహస్ర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. సుందరయ్య భవనం రోడ్డులో ప్రారంభమైన ఈ ఆసుపత్రి ద్వారా స్థానిక ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి రానున్నా యి. ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి హాజరుకావడం కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఆయనతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని నూతన వైద్య కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్ పాల్గొన్నారు. నగర మేయర్ గంగాడ సుజాత (శిల్పా) కూడా హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య కార్యక్రమానికి హాజర య్యారు. వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు ఒకే వేదికపైకి రావడంతో ఆసుపత్రి ప్రారంభోత్సవం సందడిగా సాగింది.ఆరోగ్య సేవల అవసరం పెరుగుతున్న నేపథ్యంలో నగరంలో మల్టీస్పె షాలిటీ ఆసుపత్రుల ఏర్పాటు ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఒకే చోట వివిధ వైద్య విభాగాలకు సంబంధించిన సేవలు అందు బాటులో ఉండటం రోగులకు ఉపయోగకరంగా ఉంటుంది. సహస్ర మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభంతో ఒంగోలు పరిసర ప్రాంతాల ప్రజలకు మరో వైద్య సేవల కేంద్రం అందుబాటులోకి వచ్చినట్లయింది. ఆసుపత్రి ద్వారా అందించే సేవలు స్థానిక వైద్య అవసరాలకు తోడ్పడనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్ రావు, బీఎన్ విజయ్ కుమార్, ఓయూడీఏ చైర్మన్ షేక్ రియాజ్, నగర మేయర్ శిల్పా, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామ య్య తదితరులు పాల్గొన్నారు. నూతన ఆసుపత్రి ప్రారంభంతో ఒంగోలు నగరంలో వైద్య సేవల రంగానికి మరో కేంద్రం చేరింది.

సర్పంచ్ ఎన్నికలపై టీడీపీ నేతల సమాలోచన



గడివేముల, రాజధాని వాయిస్ : రానున్న సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో నంద్యాల జిల్లా గడివేముల మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సమావేశమయ్యారు. మండలంలోని బుజునూరు గ్రామంలో మండల అధ్యక్షుడు పంట దిలీప్ రెడ్డి నివాసంలో ఈ సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు ఇందులో పాల్గొని ఎన్నికల సన్నద్ధతపై చర్చించారు.ఈ సమావేశానికి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, సీనియర్ నాయకుడు గౌరు వెంకట రెడ్డి హాజరయ్యారు. మండలంలోని వివిధ గ్రామాల నాయకులతో వారు మాట్లాడారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. ప్రతి గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. గ్రామస్థాయిలో అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని, ఎన్నికలకు ముందుగానే అవసరమైన ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయం ఉండేలా నాయకులు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. గడివేముల మండలంలోని అన్ని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేస్తే ఎన్నికల కార్యాచరణను సమర్థంగా ముందుకు తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల వారీగా పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవాలని సూచించారు.

ఫైలేరియా నిర్మూలనపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ



కాకినాడ, రాజధాని వాయిస్ : జాతీయ ఫైలేరియా దినోత్స వాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాల యంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లాలో పనిచేస్తున్న ఫైలేరియా సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఫైలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమాన్ని క్షేత్రస్థా యిలో సమర్థంగా అమలు చేయడంపై వారికి అవగాహన కల్పిం చారు.శిక్షణలో భాగంగా ఫైలేరియా వ్యాధి నియంత్రణ, నిర్మూల నకు చేపట్టాల్సిన చర్యలను సిబ్బందికి వివరించారు. వ్యాధి నివార ణకు సంబంధించి ప్రజలకు అందించాల్సిన సమాచారంపై సూచ నలు ఇచ్చారు. ఆరోగ్యశాఖ నిర్దేశించిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో క్షేత్రస్థాయి సిబ్బంది కీలకంగా వ్యవహరించాలని తెలిపారు.ఫైలేరియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందిం చడం ద్వారా నివారణ చర్యలను మరింత విస్తృతంగా అమలు చేయవచ్చని శిక్షణలో వివరించారు. వ్యాధి గురించి ప్రజలకు సరైన సమాచారం అందించడంతో పాటు, వైద్య ఆరోగ్యశాఖ సూచనలను పాటించేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నియంత్రణ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషి చేయాలని తెలిపారు.జిల్లాలో ఫైలేరియా నిర్మూలన లక్ష్యాన్ని సాధించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచే యాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. తమకు అప్పగిం చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, ఆరోగ్యశాఖ చేపట్టే కార్యక్రమాల అమలులో చురుకుగా పాల్గొనాలని సూచించారు. వ్యాధి నివారణకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవే యడంలో నిరంతర కృషి చేయాలని పేర్కొన్నారు.జాతీయ ఫైలేరి యా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా కాకినాడ జిల్లాలోని ఫైలేరియా సిబ్బందికి వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. శిక్షణలో పొందిన అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ఫైలేరియా నియంత్రణ, నిర్మూలన చర్యలను సమర్థంగా ముందుకు తీసుకెళ్లేందుకు సిబ్బం ది భాగస్వామ్యం అవసరమని అధికారులు పేర్కొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి సాంకేతికతను వినియోగిస్తున్న తిరుపతి పోలీసులు



తిరుపతి, రాజధాని వాయిస్ : ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం అందించే దిశగా తిరుపతి జిల్లా పోలీసులు చర్యలు చేపడుతున్నారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరా యుడు ఆదేశాల మేరకు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ప్రాధా న్యంగా తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నారు. పోలీసు సేవల ను మరింత సమర్థవంతంగా అందించేందుకు సాంకేతిక పరిజ్ఞానా న్ని వినియోగిస్తున్నారు. ప్రజలు తమ సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిపై వేగంగా స్పందించడం, సంబంధిత అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పనిచేస్తోంది. బాధితులు తమ సమ స్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితు లు తగ్గించేలా సేవలను అందించేందుకు ప్రయత్నిస్తోంది. సాంకేతి క పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించడం ద్వారా ఫిర్యాదు ల స్వీకరణ, వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియలను మెరుగుపరిచే దిశగా పోలీసులు ముందుకు సాగుతున్నారు. ఆధునిక సాంకేతిక సాధనాలు పోలీసు వ్యవస్థలో కీలకంగా మారుతున్న నేపథ్యంలో వాటిని ప్రజలకు ఉపయోగపడేలా వినియోగించడంపై దృష్టి సారి స్తున్నారు.ప్రజల నుంచి వచ్చే ప్రతి సమస్యను బాధ్యతతో పరిశీలిం చి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రజలకు అందుబా టులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యానికి తావులేకుండా వ్యవహరించాలని సూచిస్తున్నారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించడం, సమస్యల పరిష్కారంలో వేగం పెంచడం, పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీసులు కృషి చేస్తున్నారు. సాంకేతికతతో కూడిన సేవల ద్వారా బాధితులకు సకాలంలో న్యాయం అందించేందుకు చర్యలు కొనసాగిస్తున్నారు.

ఎంఎస్ఎంఈల స్థాపనకు చర్యలు వేగవంతం చేయాలి



గుంటూరు, రాజధాని వాయిస్ : జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలను వేగవం తం చేయాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారు లను ఆదేశించారు. పరిశ్రమల అభివృద్ధి కోసం ప్రభుత్వం వివిధ సంస్థలతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఒప్పందాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, ఎదురవుతున్న సమస్యలు, స్థలాల లభ్యత వంటి అంశాలపై చర్చించారు. పరిశ్రమల స్థాపన ప్రక్రియ లో జాప్యం లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచే యాలని స్పష్టం చేశారు.గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ, మంగళగిరి, తెనాలి నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ సూచించారు. అవసర మైన భూముల వివరాలను సేకరించి, స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను ముందు గానే సిద్ధం చేయడం ద్వారా పెట్టుబడుల అమలుకు మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు.పరిశ్రమల స్థాపనకు ఎదురవు తున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం కుదుర్చుకున్న అవగాహన ఒప్పందాల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వాటి అమలులో ఉన్న అడ్డంకులను గుర్తించి తొలగి ంచాలన్నారు. పరిశ్రమలు ప్రారంభమయ్యేలా నిర్దిష్ట కార్యాచర ణతో ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, ఆర్డీవోలు శ్రీనివాసరావు, రమణి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయల క్ష్మి, జిల్లా ఉపాధి కల్పన అధికారి అభినవ్ తదితరులు పాల్గొన్నా రు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన భూముల గుర్తింపు, భూసేకరణ, ఒప్పందాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సమావేశంలో దిశానిర్దేశం చేశారు.

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పొన్నూరులో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ప్రజలు ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి: పోలీసులు



పొన్నూరు, రాజధాని వాయిస్ : రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పొన్నూరు పట్టణంలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.పొన్నూరు టౌన్ సీఐ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 5.40 గంటలకు పోలీసు సిబ్బంది ఐలాండ్ సెంటర్ నుంచి మార్కెట్ మీదుగా ఎరుకలవాడ, షరాబ్ బజార్, జెడ్పీహెచ్ హైస్కూల్ వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని ప్రజలకు భరోసా కల్పించారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియ విజయవంతం కావడానికి తోడ్పడాలని గుంటూరు జిల్లా పోలీసులు కోరారు.

కె.ఎన్.ఆర్ విద్యాసంస్థలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు

పిడుగురాళ్ల, నవంబర్ 11 రాజధాని వాయిస్ : పట్టణం లో కె.యన్.ఆర్ విద్యా సంస్థలు, కొండమోడు పిఎస్ఆర్ డిగ్రీ కాలేజ్ నందుభారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు మౌలానా అబ్దుల్ ఆజాద్ జయంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కోనేటి నరసింహారావు, బాడిస మస్తాన్ రావు అధ్యాపకులు ఆజాద్ చిత్రపటానికి పూలంకృతులను చేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ, మౌలానా అబ్దుల్ ఆజాద్ జయంతిని జాతీయ విద్య దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని, విద్యార్థులు కేవలం ఉద్యోగాలు పొందేవారిగా కాకుండా, భవిష్యత్తులో ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి. శాస్త్రవేత్తలుగా,డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, గొప్ప నాయకులుగా,మంచి పౌరులుగా దేశానికి సేవ చేయాలిఅన్నారు.



ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సాధినేని నరసింహారావు, సిహెచ్ శ్రీనివాసరావు, వంగివరపు రాజా, దీపంగి. సురేష్,టి గోపికృష్ణ, కోనేటి ప్రసన్న,బి ఇందు, విద్యార్థులు పాల్గొన్నారు.

టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదల

- మండల విద్యాశాఖాధికారి ఎం.ఖాసీం

పిడుగురాళ్ల. నవంబర్ 11 రాజధాని వాయిస్ : 2027 మార్చిలో జరగనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపు షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ విడుదల చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎండీ ఖాసీం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలలప్రధానోపాధ్యాయులు పదవ తరగతి చదువుతున్నరెగ్యులర్ మరియు గతంలో ఫెయిల్ అయిన విద్యార్థుల వివరాలను ముందుగా యుడైస్ ప్లస్ లాగిన్‌లో సరిచూసుకొని, నిర్దేశిత గడువులోగా అధికారిక వెబ్‌సైట్ (https://bse.ap.gov.in) ద్వారా పరీక్ష ఫీజు నవంబర్ 25లోపు చెల్లించాలని,50 ఆలస్య రుసుంతో డిశంబర్ 5 వరకు, 200 ఆలస్య రుసుముతో డిశంబర్ 9 వరకు,500 ఆలస్య రుసుముతో డిశంబర్ 15 వరకు, పరీక్ష ఫీజు వివరాలు రెగ్యులర్ విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు 3 కంటే ఎక్కువ 125,3 సబ్జెక్టుల వరకు110,
ఒకేషనల్ విద్యార్థులకు: అదనంగా 60,వయోపరిమితి సడలింపు రుసుము 300,ఫీజు చెల్లింపులు కేవలం స్కూల్ లాగిన్ (https://bse.ap.gov.in) ద్వారా మాత్రమే చేయాలి.సిఎఫ్ ఎం ఎస్ లేదా బ్యాంక్ చలానాలు అంగీకరించబడవని, మాన్యువల్ నామినల్ రోల్స్



సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు.

వీరుల మహోత్సవాలను విజయవంతంగా జరిపించాలి

- ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

వెల్దుర్ది.నవంబర్ 11 రాజధాని వాయిస్ : డిసెంబర్ 8 నుంచి ప్రారంభం కానున్న వీరుల మహోత్సవాలను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో పల్నాటి వీరాచార పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ్, ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిసి తిరునాళ్ల షెడ్యూల్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా గోడపత్రాలను ఆవిష్కరించి ఉత్సవ ఏర్పాట్లపై చర్చించారు.డిసెంబర్ 8 నుంచి 12 వరకు ఐదు రోజుల పాటు జరుగనున్న ఈ తిరునాళ్లలో డిసెంబర్ 8న రాచగావు, 9న రాయబారం, 10న మందపోరు (చాపకూడు), 11న కోడిపోరు, 12న కల్లిపాడు వంటి ప్రధాన ఘట్టాలు నిర్వహించనున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతులు, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచిం చారు.ఈ కార్యక్రమంలో పీఠం నిర్వాహకులు బొగ్గరం విజయ కుమార్, పూజల గంగాధర్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు శేషగిరి రావు, బవిరిశెట్టి రామారావు, బొమ్మెన శ్రీను, రాముడు పాల్గొన్నారు.



నూతన విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ మంత్రి విడదల రజిని



చిలకలూరిపేట.నవంబర్ 11 రాజధాని వాయిస్ : చిల కలూరిపేట పట్టణంలోని మద్ది నగర్‌లో ఉన్న శ్రీ ముత్తు మారెమ్మ, వారాహి అమ్మవారి, కనకదుర్గమ్మ దేవాలయంలో నిర్వహించిన నూతన విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో మాజీ మంత్రి విడదల రజిని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు దీపక్, మణి తదితరులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం వేద పండితులు అమ్మవారి తీర్థప్రసాదాలు అం దజేసి ఆశీర్వచనం అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహ కులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

- మాజీ మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట. నవంబర్ 11రాజధాని వాయిస్ : రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర మాజీ మంత్రి విడదల రజిని పిలుపునిచ్చారు. బుధవారం చిలకలూరిపేటలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట, నాదెండ్ల, యడ్లపాడు మండ లాల పార్టీ శ్రేణులతో ఆమె ఎన్నికల వ్యూహాలపై చర్చించారు. ప్రతి గ్రామంలోనూ పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజలకు అందు బాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచిం చారు. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, ప్రలోభాలకు తావులేకుండా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.?వైఎస్ జగన్ హయాంలోని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని దిశానిర్దేశం చేశారు. ఎన్నికల సంఘం మరియు అధికార యంత్రాంగం ఎలాంటి పక్షపాత ధోరణి లేకుం డా పంచాయతీ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు.



నరసరావుపేటలో సాయుధ బలగాలతో భారీ ఫ్లాగ్ మార్చ్



నరసరావుపేట. నవంబర్ 11రాజధాని వాయిస్ :రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నరసరావుపేట పట్టణంలో బుధవారం సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.రిజర్వ్ ఇన్స్పెక్టర్ (అడ్మిన్) కృష్ణ ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ మార్చ్. వరవ కట్ట, మార్కెట్, మల్లమ్మ సెంటర్, క్లాక్ టవర్ మీదుగా తిరిగి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుంది.ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు పోలీసు శాఖ పూర్తి అప్రమత్తంగా ఉందని ఈ మార్చ్ ద్వారా ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు సాయుధ బలగాలు పాల్గొన్నారు.

దుర్గి ఎంపీటీసీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నక్కనబోయిన కొండలుకు ఘన సన్మానం

దుర్గి.నవంబర్ 11 రాజధాని వాయిస్ : దుర్గి మండలం ఎంపీటీసీ స్థానానికి టీడీపీ తరపున ఏకగ్రీవంగా ఎన్నికైన నక్కన బోయిన కొండలు ముదిరాజ్‌ను మంగళవారం దుర్గిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడెబోయిన గురుప్రసాద్, అఖిల భారత కోలి సమాజం రాష్ట్ర కార్యదర్శి, ఏపీ పీసీసీ మెంబెర్ తూము శ్రీను ముదిరాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లా డుతూ, ముదిరాజ్ బిడ్డ కొండలును గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని,ఇది సంఘానికే గర్వకారణమని తెలిపారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.నూతన ఎంపీటీసీ నక్కనబోయిన కొండలు మాట్లాడుతూ,తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు గురుప్రసాద్‌కు, కులస్తులకు కృతజ్ఞతలు తెలుపుతూ, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్



సంఘం నాయకులు మాడెబోయిన ఆంజనేయులు, నక్కనబోయిన వెంకటేశ్వర్లు, మాడెబోయిన కోటేశ్వరరావు, మాడెబోయిన శ్రీనివాస్, తూము వెంకటేశ్వర్లు, తూము కోటేశ్వరరావు, ఏసేబోయిన నాసారయ్య, తూము నాగేంద్ర బాబు, ఏసేబోయిన ఏడుకొండలు, మమ్ము వెంకటేశ్వర్లు, మరియు టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విఐటి కాలేజీలో విద్యార్థులకు పోలీసుల అవగాహన సదస్సు

నరసరావుపేట. నవంబర్ 11 రాజధాని వాయిస్ : పల్నాడు జిల్లా ఎస్పీ జగదీశ్ ఆదహల్లి ఆదేశాల మేరకు నరసరా వుపేటలోని విఐటి కాలేజీలో బుధవారం విద్యార్థులకు మహిళా భద్రత, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, ర్యాగింగ్ వంటి అంశాలపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ సీఐ తాళ్లూరి అశోక్ బాబు మాట్లాడుతూ, విద్యాసంస్థల్లో శాంతియుత వాతావరణాన్ని కాపాడేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాలకు అలవాటు పడి యువత భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, అసాంఘిక కార్యకలాపాలపై సమాచారాన్ని పోలీసులకు లేదా 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కు అందించాలని సూచించారు.రోడ్డు భద్రతలో భాగంగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకం, ట్రాఫిక్ నిబంధనలు, మైనర్ డ్రైవింగ్ అనర్థాలపై అవగాహన కల్పించారు. డిజిటల్ అరెస్ట్, ఉద్యోగ, కేవైసీ, పెట్టుబడి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 నెంబర్‌కు లేదా సైబర్ క్రైమ్



పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని కోరారు. బాలికలు, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన శక్తి యాప్ వినియోగం గురించి వివరించారు. అలాగే ర్యాగింగ్ చట్టవిరుద్ధమని, దీనికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నరసరావుపేట మహిళా పోలీస్ స్టేషన్ సీఐ టి. అశోక్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ శివాజీ, సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి కృషి చేయాలి

- విజయం సాధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు హోం మంత్రి అనిత పిలుపు

నక్కపల్లి నవంబర్ 11 రాజధాని వాయిస్ : నక్కపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో ఇటీవల జరిగిన పరిషత్ ఎన్నికల్లో విజయం సాధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులతో హోం మంత్రి వంగలపూడి అనిత ఆత్మీయ సమావేశం నిర్వహిం చారు. విజయం సాధించిన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ,పరిషత్ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కష్టపడి పనిచేయడం వల్లే కూటమి అద్భుత విజయాలు సాధించింద న్నారు. కోటవురట్ల మండలంలో రికార్డు స్థాయిలో విజయం సాధించామని, 60 సంవత్సరాల చరిత్రను బద్దలు కొట్టి సరికొత్త రికార్డు సృష్టించామని పేర్కొన్నారు. తంగేడు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.ఎస్.రాయవరం మండలంలో ఒక్క స్థానం మినహా మిగిలిన అన్ని స్థానాల్లో కూటమి విజయం సాధించిందని, పాయకరావుపేటలో బీజేపీ జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నామని తెలిపారు.అనకాపల్లి జిల్లాలో మొత్తం 24 జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను కూటమి గెలుచుకోవడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ సెగ్మెంట్లలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, స్థానిక సమస్యల పరిష్కారానికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేయాలని



సూచించారు. ఇదే ఐక్యత, ఇదే స్ఫూర్తితో రానున్న సర్పంచ్ ఎన్నిక ల్లోనూ కూటమి విజయపరంపర కొనసాగించేలా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఆత్మీయత చాటుకున్న హోం మంత్రి అనిత

విజయం సాధించిన ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులకు హోం మంత్రి అనిత స్వయంగా భోజనాలు వడ్డించారు. సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు. మంత్రి చూపిన అభిమానానికి ప్రజాప్రతినిధులు సంతోషం వ్యక్తం చేశారు.

మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు

- ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ జగదీష్ అదహల్లి

పల్నాడు, రాజధాని వాయిస్ : భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను పల్నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ అదహల్లి ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ జగదీష్ అదహల్లి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1888 నవంబర్ 11న జన్మించారని, ఆయన గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడిగా, ప్రముఖ విద్యావేత్తగా, రచయితగా, పాత్రికేయుడిగా దేశానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని గుర్తుచేశారు. దేశ ఐక్యత, సమగ్రత, మత సామరస్యం కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు.స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి విద్యారం గ అభివృద్ధికి విశేష కృషి చేశారని ఎస్పీ తెలిపారు. దేశంలో ఉన్నత విద్య, సాంకేతిక విద్య విస్తరణకు పునాదులు వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, ఐఐటీలు, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని వివరించారు. విద్య ద్వారానే సమాజంలో అభివృద్ధి, మార్పు సాధ్యమవుతాయని విశ్వసించిన దార్శనికుడని కొనియాడారు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినమైన నవంబర్ 11ను దేశవ్యాప్తంగా జాతీయ విద్యా దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆయన విద్యారంగానికి



అందించిన సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. దేశానికి చేసిన విశేష సేవలకు గుర్తింపుగా 1992లో ఆయనకు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేశారని తెలిపారు. ఆయన దేశభక్తి, విద్యా దృక్పథం, జాతీయ సమైక్యతా భావం నేటి తరానికి, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు.దేశ అభివృద్ధిలో విద్యకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, ప్రతి ఒక్కరూ విద్యా విలువలను గౌరవించాలని, ఆజాద్ ఆశయాలను ఆదర్శం గా తీసుకొని సమాజంలో ఐక్యత, సోదరభావం, మత సామర స్యాన్ని పెంపొందించాలని ఈ సందర్భంగా పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ ఏఆర్ ఎల్. శేషాద్రి, ఏఆర్ డీఎస్పీ గాంధీ రెడ్డి, ఎస్బీ సీఐ ఆంటోనీ రాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కృష్ణ, గోపీనాథ్ తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు ఘనంగా నివాళులర్పించారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com